# చావు కోరడం దుర్మార్గం

- అక్కసుతోనే సీఎం దిగజారుడు మాటలు
- అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి రేవంత్
- రుణమాఫీపై ఆర్థికమంత్రి భట్టివి తప్పుడు లెక్కలు
- బీఆర్ఎస్ హయాంలోనే రైతులకు అధిక లబ్ధి
- తప్పని నిరూపిస్తే రాజీనామా : వేముల సవాల్


అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద, విజయుడు

హైదరాబాద్ మార్చి 15 (నమస్తే తెలంగాణ): పదవులను త్యజించి, 14 ఏండ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనంతో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఆ మహానేత చావును రేవంత్ కోరుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. అక్కసు, అభద్రతాభావంతోనే దిగజారి జుగుప్సాకరంగా మాట్లాడుతున్నారని, ఇందుకు నిరసనగానే సీఎం ప్రసంగాన్ని బహిష్కరించామని చెప్పారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి వేముల మాట్లాడారు. అసెంబ్లీలో సభాపక్షనేతకు ఎంతటి గౌరవముంటుందో ప్రతిపక్ష నేతకు కూడా అంతే గౌరవం ఉంటుందని చెప్పారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ప్రతిపక్ష నేతకు సరైన చాంబర్ కేటాయించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. ఫిరాయించిన ఎమ్మెల్యేను పీఏసీ చైర్మన్‌గా నియమించి కుసంస్కారాన్ని చాటుకున్నదని దుయ్యబట్టారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ లేవనెత్తిన ఏ ఒక్క ప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానాలు చెప్పకుండా దాటవేశారని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలుచేస్తామని చెప్పి గద్దెనెక్కిన ఆయన పవిత్రమైన అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు చెప్పారని నిప్పులు చెరిగారు.

### జర్నలిస్టులను జైలులో పెట్టడం దుర్మార్గం

రేవంత్ పాలనలో అన్ని వర్గాలు ఆగమయ్యాయని, నీళ్లులేక పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని వేముల వాపోయారు. వారి వేదనను, సర్కారు ఆగడాలను మీడియా ద్వారా కళ్లకు కడుతున్న జర్నలిస్టులను జైలులో పెడుతూ కాంగ్రెస్ నేతలు రాక్షసానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా జర్నలిస్టులపై దాడులను ఆపి పాలనపై దృష్టిపెట్టాలని హితవు పలికారు.

### భట్టివి ఉట్టి మాటలే

రుణమాఫీ, బిల్లుల చెల్లింపుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉట్టిమాటలు చెప్పారని ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని అసత్యాలు చెప్పడం దుర్మార్గమని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ హయాంలో రెండు విడుతల్లో రూ. 29 వేల కోట్లు రుణమాఫీ చేశామని తెలిపారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చి తామే ఎక్కువ చేశామని తప్పుడు లెక్కలు చెప్తున్నారని విమర్శించారు. దీనిని తాను నిరూపిస్తానని, లేకుంటే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. నిజంగా భట్టికి దమ్ముధైర్యం ఉంటే తన సవాల్‌ను స్వీకరించాలని, లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

### మా మీద ఏడుపు ఇంకెన్నాళ్లు?

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న బాల్కొండ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 31వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. రుణమాఫీపై ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యలతో కంగుతిన్న అధికారపక్ష సభ్యులు రన్నింగ్ కామెంటరీతో ఎదురుదాడికి దిగారు. దీనికి ధీటుగా స్పందించిన వేముల 'మేం ఏం చేశామనేది గతం.. ఇప్పుడు మీరేం చేస్తున్నారో చెప్పుమంటే మా మీద ఏడ్వడందేనికి' అంటూ ప్రశ్నించారు. 'మీరు అధికారంలోకి వచ్చి 15 నెలలైంది. ఈ 15 నెలలుగా మీరు మా మీద ఏడుస్తనే ఉన్నారు. ఇంకెంతకాలం ఏడుస్తరు?' అంటూ దెప్పిపొడిచారు. తన నియోజకవర్గంలో మొత్తం 51 వేల మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉంటే, ఇప్పటి వరకు 20 వేల మందికే అమలైందని, ఇంకా 31 వేల మందికి మాఫీ కాలేదని తెలిపారు. శనివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ముందుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కల్పించుకుని తాము పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని చెప్తూనే, నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల సంఖ్యను వినిపించారు. దీనిపై స్పందించిన వేముల తన నియోజకవర్గంలోనే 31 వేల మందికి రుణమాఫీ కాలేదని తెలిపారు. తాము రెండు విడుతల్లో చేసిన రుణమాఫీ కంటే ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు చేసిన రుణమాఫీ చాలా తక్కువని, ఏదో కొంత మొత్తం చేసి గొప్పలు చెప్పుకోవడం తగదని, తాను చెప్పింది అవాస్తవమైతే పూర్తి వివరాలను సభలో వెల్లడించాలని డిమాండ్ చేశారు.

### మీ పంచాయితీ నాకెందుకు..

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఉద్దేశించి వేముల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తరుచూ భట్టి విక్రమార్క లేచి సమాధానాలివ్వడం పట్ల వేముల సెటైర్లు వేశారు. 'గవర్నర్ ప్రసంగం మీద సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమివ్వాల్సి ఉండగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు లేచి మాట్లాడుతున్నారు. క్రెడిట్ అంతా భట్టి విక్రమార్క గారు కొట్టేయాలనుకుంటున్నారా? పరిస్థితి చూస్తుంటే అట్లనే ఉన్నది. అయినా వారిద్దరి మధ్య పంచాయితీ నాకెందుకు' అంటూ ఎద్దేవాచేశారు.

## సీఎం ప్రసంగంలో దశ, దిశ లేదు:ఎమ్మెల్యే పల్లా

అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగంలో దశ, దిశ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, సంజయ్, విజయుడుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో 2 లక్షల విద్యార్థులు డ్రాపౌట్ అయినట్టు తెలిపారు. గురుకులాల్లో విద్యార్థులు చనిపోతే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 11 వేల ఉద్యోగాలు ఇచ్చి, 50 వేలు ఇచ్చామని ప్రగల్భాలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉన్నదని స్పష్టంచేశారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్య పూర్తిగా భ్రష్టుపట్టిందని విమర్శించారు. గాంధీభవన్‌లో మాట్లాడినట్టు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని ఎద్దేవా చేశారు. సీఎం తీరు నచ్చక రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోతున్నట్టు ఆవేదన వ్యక్తంచేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే రేవంత్‌రెడ్డి తీరును తప్పుపడుతున్నట్టు పేర్కొన్నారు. రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేసినా.. ఏ వర్గానికీ సంక్షేమ పథకాలు అందలేదని ఆరోపించారు. కేసీఆర్ సుదీర్ఘ పోరాటంతోనే రాష్ట్రం వచ్చిందని గుర్తుచేశారు. ఇచ్చిన హామీలను అమలుచేయకుండా.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని, బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి వేరు చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ తల్లిని మారుస్తామని తెలిపారు.

# '100% మాఫీ' నిరూపిస్తే రాజీనామా

- జనగామ, మధిర ఎక్కడికైనా పోదాం
- అదే గ్రామంలో ముక్కు నేలకు రాస్తా
- గవర్నర్ ప్రసంగంలో దిశ, దశ, పస లేదు
- కాకతీయుల అస్తిత్వంపై కాంగ్రెస్ దాడి
- విద్యాశాఖ సీఎం చేతుల్లోనే ఉంటే 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు డ్రాపౌట్ అయ్యారు?: ఎమ్మెల్యే పల్లా



హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ): రుణమాఫీపై రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలాడుతున్నదని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జనగామ లేదా మధిర ఏ నియోజకవర్గానికైనా పోదామని, 100 శాతం మాఫీ అయినట్టు నిరూపిస్తే రైతుల ముందే ముక్కు నేలకు రాసి, రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం వాడీవేడి చర్చ జరిగింది. బీఆర్ఎస్ పక్షాన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సర్కారు వైఫల్యాలను ఎండగట్టారు. ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి ఆటంకం కలిగించినా వెనక్కి తగ్గని పల్లా.. వారిని దీటుగా ఎదుర్కొన్నారు. 'గవర్నర్ ప్రసంగానికి దిశ.. దశ.. పస లేదు. చేసింది గోరంత.. చెప్పుకునేది కొండంత. అరకొరగా 10 శాతం హామీలను అమలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో రూ.4.17 లక్షల కోట్ల అప్పు చేస్తే, 15 నెలల్లోనే కాంగ్రెస్ సర్కారు రూ.1.66 లక్షల కోట్ల అప్పు చేసింది. కాంగ్రెస్ పాలనలో ఇప్పటి వరకు 564 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గురుకులాల్లో 83 మంది చనిపోయారు. 116 మంది ఆటోకార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి ద్వారా ఏపీ రోజుకు రెండు టీఎంసీలు తీసుకెళ్తున్నది. సాగర్ కుడి కాల్వ ద్వారా రోజు 10 వేల క్యూసెక్కుల జలాలు వెళ్తుంటే.. ఎడమ కాల్వకు ఎందుకు నీళ్లు రావడం లేదు? దేవాదుల పంప్‌హౌజ్‌ల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వర్క్స్‌కు రూ.6 కోట్లు ఇవ్వకపోవడంతో రూ.600 కోట్ల పంట నష్టం జరిగింది. పంపులు ప్రారంభించిన మూడు రోజుల్లోనే మళ్లీ బంద్ అయ్యాయి. ఎండిన పంటలకు ఎకరానికి రూ.20 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి. అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించేవాళ్లు సామాజిక న్యాయం గురించి మాట్లాడితే ఎట్లా? ఇప్పటికే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను వేరుచేయడమంటే తెలంగాణ బతుకును అవమానించినట్టే. తెలంగాణ తల్లి సాదాసీదాగా ఉండాలని చెప్పే వాళ్ల కుటుంబ సభ్యులు మాత్రం నిండుగా నగలు వేసుకుని ఉంటారు. విద్యాశాఖ ప్రెస్‌నోట్‌లో రాజముద్రలోని కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించారు. తెలంగాణ రాజముద్రను మారిస్తే.. రుద్రమదేవి, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్కల సాక్షిగా పోరాడుతాం. సీఎం విద్యాశాఖ మం త్రిగా ఉండగా, ఏడాదిలో 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు డ్రాపౌట్ అయ్యారు? బీఆర్ఎస్ సర్కారు 30 మంది వీసీలను నియమించింది. వారిలో దళితులు ఉన్నారు. 56 వేల ఉద్యోగాల్లో కాంగ్రెస్ 11 వేలు మాత్రమే ఇచ్చింది. మిగతావన్ని గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చినవే' అని పల్లా తెలిపారు. జర్నలిస్టులు రేవతి, తన్వియాదవ్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళా జర్నలిస్టులను టెర్రరిస్టుల తరహాలో అరెస్ట్ చేశారని, ఇలాంటి దుస్థితిని తాను ఏ ప్రభుత్వంలో చూడలేదని మండిపడ్డారు. ప్రజల మనోభావాలను మాత్రమే ఈ జర్నలిస్టులు తమ చానల్‌లో ప్రసారం చేశారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ కవిత ద్వారా సర్కారు వైఫల్యాలను ఎత్తిచూపారు.


CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
(Formerly Central Institute of Plastics Engineering & Technology)
(Department of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
IDA, Phase-II, Cherlapally, Hyderabad – 500 051
Ph: 040 – 27263750 / 27264040 Email: hyderabad@cipet.gov.in Website : cipet.gov.in

CIPET Admission in Diploma Level Programs for the academic year 2025 – 26

AICTE Approved Courses

CIPET ADMISSION TEST 2025

EXCELLENT PLACEMENT TRACK RECORD

Apply Online: https://cipet25.onlineregistrationform.org /CIPET/

| S.No. | Name of Course | Course Duration | Entry Qualification |
|---|---|---|---|
| 1 | Diploma in Plastics Mould Technology (DPMT) | 3 Years | 10th Std. |
| 2 | Diploma in Plastics Technology (DPT) | 3 Years | 10th Std. |
| 3 | Post Graduate Diploma in Plastics Processing &Testing (PGD-PPT) | 2 Years | 3 Years Degree in Science |
| 4 | Post Diploma in Plastics Mould Design with CAD / CAM (PD-PMD with CAD/CAM) | 1 1/2 Years | Diploma in Mechanical / Plastics / Polymer / Tool / Tool & Die Making / Production / Mechatronics / Automobile / Petrochemicals / Industrial / Instrumentation Engineering / Technology or DPMT / DPT or Equivalent |


*Candidates appearing for the entry qualification examination are also eligible to apply for all the above courses
*Candidates who have passed Intermediate / ITI can join in Diploma 2nd year (Lateral Entry) directly

No Age Bar I Eligible for Govt. Scholarship I Separate Hostel Accommodation for Boys & Girls

| CIPET ADMISSION TEST (CAT) | | |
|---|---|---|
| | Date of opening for CAT Online application submission | 07.02.2025 |
| | Date of closure for CAT application submission | 29.05.2025 |
| | Date of CAT all over India | 08.06.2025 |
| | Date of commencement of courses | 14.07.2025 |

Further Details Please contact
8093140230, 9440486355, 8374064444, 9494844571, 9618677011


మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు


అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, గంగుల, తలసాని, ఎమ్మెల్యేలు

# జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తేయండి

- స్పీకర్‌ను కోరిన బీఆర్ఎస్ఎల్పీ
- వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యేలు
- పునరాలోచించాలి : హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 15 (నమస్తే తెలంగాణ) : మజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం స్పీకర్‌ను కోరింది. స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అమర్యాదగా ప్రవర్తించలేదని పేర్కొన్నది. సస్పెన్షన్‌పై సభలోని అన్ని పార్టీ ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం గాని, బీఆర్ఎస్ తరపున వివరణ గాని, చివరికి సస్పెన్షన్‌కు గురైన జగదీశ్‌రెడ్డి నుంచి గాని వివరణ తీసుకోకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నదని ఆరోపించింది. శనివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం నుంచి మాజీ మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందరెడ్డి, సుధీర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిశారు. సస్పెన్షన్‌పై నిర్ణయాన్ని పునఃపరిశీలించి దాన్ని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.

### ఏకవచనంతో మాట్లాడలేదు : హరీశ

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై పునరాలోచించాలని, సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని స్పీకర్‌ను మాజీ మంత్రి హరీశ్ కోరారు. శనివారం అసెంబ్లీ ప్రారంభంకాగానే ఆయన మాట్లాడుతూ జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అంశాన్ని ప్రస్తావించారు. జగదీశ్‌రెడ్డి స్పీకర్ పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదని, స్పీకర్‌ను ఉద్దేశించి ఏకవచనంతో మాట్లాడలేదని, సస్పెండ్‌చేసే ముందు జగదీశ్‌రెడ్డికి మాట్లాడే అవకాశమిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు.


వరంగల్ జిల్లా గిర్నిబావి సెంటర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలపై లాఠీచార్జిని నిరసిస్తూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# బీఆర్ఎస్ శ్రేణులపై లాఠీచార్జి

- గిర్నిబావి వద్ద పోలీసుల ఓవరాక్షన్
- కొమ్మాల జాతరలో తీవ్ర ఉద్రిక్తత
- పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆగ్రహం

దుగ్గొండి, మార్చి15 : వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల గారమంలోని లక్ష్మీనరసింహస్వామి జాతరలో ఉద్రిక్తం నెలకొంది. శనివారం వివిధ పార్టీల ప్రభ బండ్ల తరలింపు సందర్భంగా వరంగల్- నర్సంపేట రహదారి దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలో గందరగోళం నెలకొంది. గిర్నిబావి సెంటర్‌లో వారం రోజులుగా నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్‌కు చెందిన ప్రభలను ముందుగా తరలిస్తూ బీఆర్ఎస్ ప్రభ బండ్లను చెక్ పోస్టుల వద్ద నిలిపివేశారు. తొగర్రాయికి చెందిన కాంగ్రెస్ ప్రభబండి ముందుకు రాగా బీఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తంచేయడంతో వాగ్వాదం, తోపులాట జరిగింది. దీంతో నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలపై విచక్షణారహితంగా లాఠీచార్జి చేశారు. ఈ ఘటనలో గిర్నిబావికి చెందిన కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, యార శ్రీనివాస్, సద్ది నరసింహారెడ్డి భుజాలు, తొడలపై బొబ్బలు వచ్చాయి. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఘటనాస్థలానికి వచ్చి ధర్నా చేశారు. అకారణంగా ఏసీపీ ఆధ్వర్యంలో వందల సంఖ్యలో పోలీసులు తమ కార్యకర్తలపై దాడి చేశారని మండిపడ్డారు.


శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:29 Yrs, 5'8", MS, USA, సాఫ్ట్‌వేర్, 150K, I-140, 70 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★కమ్మ:28 Yrs, 5'11", B.Tech, సాఫ్ట్‌వేర్, 29 Lakhs P/A గల వరుడికి వధువు కావలెను. 9248064777

★కాపు:30 Yrs, 5'10", B.Tech., (IIT) సాఫ్ట్‌వేర్, 47 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★మున్నూరుకాపు:30 Yrs, 6 Ft,, B.Tech, సాఫ్ట్‌వేర్, 22 Lakhs వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★ముదిరాజ్:33 Yrs, 5'7", B.Com, గవర్నమెంట్ జాబ్, 5 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★గౌడ్స్:29 Yrs, 5'10", B.Tech., సాఫ్ట్‌వేర్, 16 Lakhs, 3 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★రజక: 27 Yrs, 5'11', B.Tech., సాఫ్ట్‌వేర్, 24 Lakhs గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★నాయీబ్రాహ్మణ్:29 Yrs, 5'6" B.Tech., సాఫ్ట్‌వేర్, 7 Lakhs గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888

★గంగపుత్ర:28Yrs,5'7", B.Tech., సాఫ్ట్‌వేర్, 25 Lakhs గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

★2వ పెళ్ళి-CASTE NO BAR: 43 Yrs, 5'10", MBA, USA, 200K, Green Card గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను

★రెడ్డి:26 Yrs, 5'4", MS, USA, 130K, H1B, ప్రాపర్టీ, 3 Cr. గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★కమ్మ:26 Yrs, 5'4", B.Tech., సాఫ్ట్‌వేర్, 18 Lakhs గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు: 26 Yrs, 5'4", MBBS, MD, Doctor గల వధువుకు తగిన Doctor వరుడు కావలెను. 9248064777

★మున్నూరుకాపు:30 Yrs, 5'7", B.Tech., Fashion Designer, 24 P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★ముదిరాజ్:29 Yrs, 5'5", M.Tech, గవర్నమెంట్ జాబ్, 14 Lakhs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్స్: 33 Yrs, 5'3", MS, USA, సాఫ్ట్‌వేర్, 100K, H1B గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★రజక:24 Yrs, 5'4", M.Com., గవర్నమెంట్ జాబ్, 40,000/- P/M వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★నాయీబ్రాహ్మిణ్: 29 Yrs, 5'4", B.Tech., సాఫ్ట్‌వేర్, 20 Lakhs గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★గంగపుత్ర:31 Yrs, 5'3", M.Tech సాఫ్ట్‌వేర్, 50,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★2వ పెళ్ళి-CASTE NO BAR: 30 Yrs, 5'4" B.Tech., సాఫ్ట్‌వేర్, 25 Lakhs గల వధువుకి వరుడు కావలెను. 7207930999

VIP'S MP REDDY MATRIMONY
30 సంవత్సరముల అనుభవం గల సంస్థ
రెడ్డి:డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బిజినెస్, ప్రైవేట్ జాబ్స్ మరియు దేశ, విదేశ వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి. ఫాస్ట్ సెటిల్‌మెంట్.
CONTACT: M.P. REDDY Executive Service
94 93 93 93 93
Head Office: Banjara Hills, Road No.2, Near TV9

వధువు కావలెను
★రెడ్డి: లేట్ మ్యారేజ్, 42 Yrs, 5'6", Hyd, Pvt. Job, వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9110710354

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857



Creative Visualization. Terms and Conditions Apply. New Packaging Design as compared to the old pack. ^Garg R et al. Int J Reprod Contracept Obstet Gynecol. 2018 Jun;7 (6):2222-2225. Applicable for women over age 30. Refer to pack for details. *Applicable for walk-in tests at all Apollo Diagnostic Centers. Additional ₹50 to be charged for home sample collections. Price may vary across cities. Offer valid from 1st March 2025 to 30th April 2025.